అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా రాష్ట్ర అవతరణ

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 14 : చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధికి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన, ఆశయాలకు పునాదులు వేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ముందడుగు వేసి కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో గత పదేండ్లలో కేసీఆర్ సాధించి చూపించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి సహకరించిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చింది కేవలం కేసీఆరే అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడు

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఏప్రిల్ 14 : అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అనంతరం గంజిపేట యువత ఎమ్మెల్యేకు అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, దౌలు, నరహరి శ్రీనివాసులు, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, ఏప్రిల్ 14 : మండల కేంద్రం, వివిధ గ్రామాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్లలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాగదోణలో ఎంపీపీ విజయ్‌కుమార్, బలిగేరలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బాసు హనుమంతు పాల్గొన్నారు. గట్టులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అందరివాడు బాబాసాహెబ్

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడి అన్నారు. ఆదివారం ఎంపీపీ సోమేశ్వరమ్మ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

అనంతరం మండలంలోని పలు రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

కొత్తకోట,ఏప్రిల్ 14 : త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. మండలంలోని కానాయపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కహామీని అమలు చేయలేదని, బీజేపీ ప్రభుత్వం మత విద్వేశాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. వీటిని ప్రజలకు వివరించాలన్నారు. సోమవారం పట్టణంలోని బీపీఆర్ గార్డెన్‌లో ఈ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటిసి విశ్వేశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

కొత్తకోట, ఏప్రిల్ 14 : కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో మెహ్రూన్(45) అనే మహిళా ఆదివారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కథనం ప్రకారం మహిళ బట్టలు ఉతకడానికి మోటార్ పెట్టడానికి వెళ్లి విద్యుదాఘుతానికి గురైంది. వెంటనే ఆ మహిళాను జిల్లా దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలిది బుద్ధారం గ్రామం కాగా ఇక్కడ కూలీ పని చేసుకుని జీవనం కొనసాగిస్తుంది. ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

వనపర్తి కలెక్టరేట్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

గద్వాలలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

వనపర్తి, ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమైనదని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆదివారం అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేశ్‌లతో కలిసి కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన దిశగా ప్రతిజ్ఞ కర్రూ నడవాలన్నారు. సమాజంలోని అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నుషిత, ఏడీ మల్లికార్జున, జిల్లా క్రీడాల అధికారి సుధీర్‌రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, ఏప్రిల్ 14 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జమ్మిచేడులో ఆదర్శ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యువకులు గద్వాల అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్నయ్య, బీసన్న, సంటేన్న, దావీదు, సురేశ్, తిమ్మోజీ, ఆనంద్, నర్సింహులు, యేసు, రాజు, ఖాజన్న, గౌతమ్, మనోజ్, సత్య, రాజు, శ్రీనాథ్, భరత్, జీవన్, శాంతన్న, రవీందర్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో రక్తదానం..

వనపర్తి టౌన్, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో రక్తదానం చేశారు. కార్యక్రమాన్ని కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 25 మంది యువకులు రక్తదానం చేశారు.

న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్ యాదవ్, కార్యదర్శి బాలనాగయ్య, సీనియర్ నాయకులు నాగేశ్వర్, డేగల కృష్ణయ్య, ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భగత్, రాధకృష్ణ, గంగన్న, రాములు, డాక్టర్ వంశీ, రవికుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ మురళీధర్ ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

అలంపూర్, ఏప్రిల్ 14: పట్టణంలో యూత్ కమిటీ, అంబేద్కర్ కమిటీ, చైతన్య యువజన కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు రజనీ బాబు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ రూరల్, ఏప్రిల్ 14: మండలంలోని వెంకటాపురం, బింగిదొడ్డి, తూంకుంట, చిన్నతాండ్రపాడు, ఎక్లాస్‌పురం, యాపదిన్నె తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, ఏప్రిల్ 14: శాంతినగర్, తనగల, కొంకల, జూలేకల్, రామాపురం తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాసంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాలు, రాజకీయ నాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, ఏప్రిల్ 14: తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ నరేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అజితకుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, ఏప్రిల్ 14 : మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి జై భీమ్ నినాదంతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఏప్రిల్ 14 : మండలకేంద్రంలోని రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయాలు, అలాగే వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు, కూడళ్ల వద్ద అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సీడీపీవో కమలాదేవి, మండల వైద్యాధికారిణి స్వరూపారాణి, మండల కో ఆప్షన్ సభ్యుడు హైదర్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి, ఏప్రిల్ 14 : మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు,అధికారులు, ఆయా గ్రామాల కులసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, ఏప్రిల్ 14 : మున్సిపాలిటీ పరిధిలోని కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామితో పాటు, దళిత సంఘాల ప్రతినిధులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఏప్రిల్ 14: తాసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంతోపాటు అంబేద్కర్ విగ్రహం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, వామపక్షాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ప్రభుదాస్, కార్యదర్శి రామూర్తి, కేవీపీఎస్, కూల సంఘాల నాయకులు ఉన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 14 : మండలకేంద్రంలోని ఆయన విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద అంబేద్కర్ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, ఏప్రిల్ 14 : ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజలు ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, తాసీల్దార్ అబ్రహం లింకన్, జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, అఖిలపక్షం నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 14: ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ పాఠశాలలో కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కొండేరులో మందజగన్నాథం, మందశ్రీనాథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

రాజోళి మండలంలో..

రాజోళి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, ఏప్రిల్ 14: పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళుర్పించారు. అంతకుముందు వ్యాసరచన పోటీల విజేతలు, 2022–23 ఏడాదిలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఏప్రిల్ 14 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,ఏప్రిల్14: అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేశ్ నాయుడు, మాజీ సింగిల్‌విండో వైస్ చైర్మన్ భాస్కర్‌యాదవ్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజాప్రతినిధులు జయంతి వేడుకలను నిర్వహించారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్, ఎంపీపీ బీసమ్మ, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బలహీనవర్గాల వారి అభ్యున్నతి, కులరహిత సమాజ స్థాపనకు చేసిన సేవలను కొనియాడారు.

బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ కృషి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 14 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు బీఆర్ అంబేద్కరర్ అని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో ఏవో భద్రప్ప, అధికారులు శ్వేతాప్రియదర్శిని, కాంతమ్మ, రమేశ్‌బాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 14 : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంపై తేమ శాతం పేరిట రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి హెచ్చరించారు. ఆదివారం చిట్యాల గ్రామ శివారులోని మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడి రైతులను కేంద్రాలలో వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్లను అమ్మేటప్పుడు రైతులు మద్దతు ధరకు మాత్రమే అమ్ముకోవాలని ఒక పైసా తక్కువైనా తన, అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 14: సమసమాజ స్థాపనే అంబేద్కర్ ధ్యేయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, బీజేపీ అంబేద్కర్ చౌరస్తాలో, ఉద్యోగ, ప్రజా, దళిత, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వేర్వేరుగా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ సత్యంసాగర్, నారాయణ, భాషా, శ్రీనివాస్‌గౌడ్, సతీశ్, నందిమల్ల శ్యామ్, బాబా, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మత గ్రంథాల కంటే రాజ్యాంగం విలువైనది

- సీనియర్ సివిల్ జడ్జి కవితాదేవి

నివాళులర్పిస్తున్న జడ్జి కవితాదేవి

ధరూరు, ఏప్రిల్ 14 : బైబిల్, ఖురాన్, భగవద్గీత కంటే విలువైనది భారత రాజ్యాంగం అని ప్రజలు గుర్తించాలని గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ గంటా కవితాదేవి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రైతువేదిక భవన్‌లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నజుమున్నిసాఈ బేగం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, డీవై రామన్న, అబ్రహం, శ్రీనివాసులు, వెంకటన్న, కుర్వ కిష్టన్న, న్యాయవాదులు లక్ష్మన్న, టీచర్ రేవతి, ప్రకాశ్, సత్యన్న, రామిరెడ్డి, జాకీర్ పాల్గొన్నారు.

కలలను సాకారం చేద్దాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు, ఏప్రిల్ 14 : అంబేద్కర్ కలలను సాకారం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలు మండలం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్‌పీసీసీ కల్లుగీతా సంఘం ప్రెసిడెంట్ నాగరాజ్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, మాజీ సర్పంచ్ మొగిళి గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్లు, రవికుమార్ యాదవ్, రహమతుల్లా, తులసీరాజ్, పరమేశ్, శ్రీనివాసులు తదితర సంఘాల నాయకులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. అంతకుముందు పట్టణ పురవీధుల్లో భారీఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. డీజే సౌండ్స్ హోరులో యువకులు నృత్యాలు చేస్తూ, జై భీమ్ నినాదాలు చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అలంపూర్ అభివృద్ధికి కృషిచేస్తాం

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

ఉండవెల్లి, ఏప్రిల్ 14: వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో నా కుమారుడు భరత్‌ప్రసాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అలంపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నాగర్‌కర్నూలు ఎంపీ రాములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ కాలేజీలో ఆదివారం బీజేపీ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని మండలాధ్యక్షుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ హాజరైనా గర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్, ఇతర నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. మాయమాటలు చేప్పే నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు ప్రభాకర్, నాగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, రాజశేఖర్‌శర్మ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

బ్రిడ్జి నిర్మాణం పనుల పరిశీలన

రాజోళి, ఏప్రిల్ 14: రైతులకు ఇబ్బందులు కలిగే విధంగా పనులు చేపడితే అడ్డుకుంటామని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు అన్నారు. మండలంలోని శాంతినగర్ రోడ్డులో చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులను ఆదివారం పరిశీలించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌తో కలిసి పరిశీలించారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 14 : అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. వనపర్తి సీఐ నాగభూషణం కథనం ప్రకారం మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన అంజలి (24) శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. గ్రామానికి చెందిన దేవమ్మ, కురుమయ్య, నవీన్ గతంలో అంజలితో బంగారం విషయంలో గొడవ పడేవారు. వారే ఆమెను చంపారని మృతురాలి కుటుంబ సభ్యులు వారిపై దాడి చేశారు. పోలీసులు వచ్చి ఆ ముగ్గురిని దవాఖానకు తరలించారు. కచ్చితంగా అంజలిని వారే చంపారని భర్త చంద్రయ్య వారి ఇంటి ముందే శవాన్ని పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేపట్టారు. వీరిపై చర్యలు తీసుకునే వరకు మృతదేహాన్ని ఖననం చేయమని వాదించడంతో ఇరువురి కుటుంబ సభ్యులను సీఐతోపాటు ఎస్సై శ్రీహరి సముదాయించారు. పోస్టుమార్టంలో పూర్తి వివరాలు తెలుస్తాయని, తదుపరి బాధితులపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో అంజలి మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. తర్వాత చర్యలు తీసుకుంటామని సీఐ, ఎస్సై చెప్పారు.

తాగునీటికి ఇబ్బంది లేదు

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఆత్మకూరు, ఏప్రిల్ 14: జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆదివారం రామన్‌పాడ్ రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. రిజర్వాయర్ బ్యాక్‌వాటర్‌కు అనుసంధానంగా ఉన్నటువంటి తాగునీటి పథకాలను పరిశీలించారు. తగ్గిపోతున్న నీటిమట్టాన్ని పరిశీలించిన ఆయన అధికారులను అడిగి పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుత నీటి నిలువ, సామర్థ్యం, ఏ యే పథకాలకు ఎన్ని గ్రామాల అనుసంధానం, రోజూ వారి వినియోగం, ఎన్ని రోజులు ఉపయోగించుకోవచ్చనే అంశాలపై ఆరా తీశారు. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రజలు అనవసరంగా భయాందోళనకు గురికావొద్దని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జగన్మోహన్, ఈఈ మేఘారెడ్డి, ఏఈ రామకృష్ణ, మదనాపురం తాసీల్దార్ అబ్రహం లింకన్ పాల్గొన్నారు.

రామన్‌పాడ్ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నందలాల్ పవార్

రైలు ఢీకొని మహిళ మృతి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 14 : రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ కథనం ప్రకారం ఆదివారం జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ ఫాతిమా మసీదు సమీపంలో ఒక గుర్తు తెలియని మహిళను రైలు ఢీ కొట్టడంతో మృతి చెందింది. స్థానికులు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

గోపాల్‌పేట, ఏప్రిల్ 14 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బుద్దారంలో చోటు చేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ కథనం ప్రకారం .. గ్రామానికి చెందిన మునగాల రమేశ్ (41) శనివారం మద్యం తాగి కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. కుటుంబ సభ్యులు మందలించగా మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు చేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. మృతుడికి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★ రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794